# ఇండియన్ ఎకానమీ

## బ్యాంకింగ్ రంగంలో ఆర్‌బీఐ

★ ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థకు పూర్వీకులు ఎవరు?

జ: వర్తకులు, స్వర్ణకారులు

★ ప్రపంచంలో మొదటి వాణిజ్య బ్యాంక్ ఏది?

జ: బ్యాంక్ ఆఫ్ వెనిస్

★ బ్యాంక్ ఆఫ్ వెనిస్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1157

★ ప్రపంచంలో మొదటి కేంద్ర బ్యాంకు ఏది?

జ: రిక్స్ బ్యాంక్ (1668)

★ రిక్స్ బ్యాంక్ ఎక్కడ ఉంది?

జ: స్వీడన్

★ భారత్‌లో మొదటి బ్యాంక్ ఏది?

జ: బ్యాంక్ ఆఫ్ హిందుస్థాన్ (1770)

★ దేశంలో భారతీయుల యాజమాన్యంలో ఏర్పాటు చేసిన మొదటి బ్యాంక్ ఏది?

జ: ఔధ్ కమర్షియల్ బ్యాంక్ (1881 – ఆగ్రా)

★ బ్యాంక్ ఆఫ్ కలకత్తా ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1806

★ బ్యాంక్ ఆఫ్ బొంబాయిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 1840

★ బ్యాంక్ ఆఫ్ మద్రాసును ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 1843

★ బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ బొంబాయి, బ్యాంక్ ఆఫ్ మద్రాస్‌లను కలిపి ఏర్పాటు చేసిన బ్యాంక్ ఏది?

జ: ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

★ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1921

★ ఇంపీరియల్ బ్యాంక్‌ను ఎస్.బి.ఐ.గా ఎప్పుడు మార్చారు?

జ: 1955, జులై 1

★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1941

★ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎస్.బి.ఐ.గా మార్చాలని సూచించిన కమిటీ ఏది?

జ: గోర్వాలా కమిటీ

★ భారత్‌లో పనిచేస్తున్న అతి పురాతన బ్యాంక్ ఏది?

జ: పంజాబ్ నేషనల్ బ్యాంక్

★ ఆంధ్రా బ్యాంక్‌ను ఎప్పుడు స్థాపించారు?

జ: 1923 (మచిలీపట్నం)

★ ఆంధ్రా బ్యాంక్‌ను ఎవరు స్థాపించారు?

జ: భోగరాజు పట్టాభి సీతారామయ్య

★ 14 బ్యాంకులను ఏ సంవత్సరంలో జాతీయం చేశారు?

జ: 1969, జూన్ 19

★ 1980, ఏప్రిల్ 15న ఎన్ని బ్యాంకులను జాతీయం చేశారు?

జ: ఆరు

★ ప్రస్తుతం ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్య ఎంత?

జ: 27

★ ప్రస్తుతం భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య బ్యాంక్ ఏది?

జ: ఎస్.బి.ఐ.

★ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను (RRBs) ఎప్పుడు ప్రారంభించారు?

జ: 1975, అక్టోబరు 2

★ RRB లను స్థాపించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

జ: సరయు కమిటీ

★ విదేశాల్లో అధిక బ్రాంచ్‌లు ఉన్న భారతీయ బ్యాంక్ ఏది?

జ: బ్యాంక్ ఆఫ్ బరోడా

★ లీడ్ బ్యాంక్ పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ: 1969

★ నారీమన్ కమిటీ సిఫారసులతో ప్రారంభించిన బ్యాంక్ పథకం ఏది?

జ: లీడ్ బ్యాంక్

★ దేశంలో మొదటి సంపూర్ణ బ్యాంకింగ్ జిల్లా ఏది?

జ: పాలక్కడ్

★ బ్యాంకర్ల శిక్షణ కాలేజీ ఎక్కడ ఉంది?

జ: ముంబయి

★ భారత్‌లో తొలి మహిళా బ్యాంక్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

జ: 2013, నవంబరు 19 (ముంబయి)

★ భారత మహిళా బ్యాంక్ తొలి చైర్మన్ ఎవరు?

జ: ఉషా అనంత సుబ్రమణియన్

★ దేశంలో తొలి ప్రైవేట్ బ్యాంక్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: మార్చి 1994

★ దేశంలో మొదటి ప్రైవేట్ బ్యాంక్ ఏది?

జ: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (UTI)

★ ప్రధానమంత్రి ముద్రా బ్యాంక్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 2015, ఏప్రిల్ 8

★ బ్యాంకింగ్‌లో 'అంబుడ్స్‌మన్' వ్యవస్థ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1995 – జున్

★ బ్యాంకింగ్‌లో సంస్కరణలపై ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

జ: నరసింహం కమిటీ (1991)

★ బ్యాంకుల్లో కంప్యూటరీకరణను సిఫారసు చేసిన కమిటీ ఏది?

జ: నరసింహం కమిటీ

★ బ్యాంకుల ప్రధాన ప్రాథమిక విధులు ఏవి?

జ: రుణాలు ఇవ్వడం, డిపాజిట్లు స్వీకరించడం, పరపతిని సృష్టించడం

★ ఓవర్ డ్రాఫ్ట్ అంటే ఏమిటి?

జ: ఖాతాదారు ఖాతాలో నిల్వ కంటే అధికంగా రుణం పొందే సౌకర్యం.

★ నిర్ణీత పరిమితి, సమయం మించకుండా నగదు ఉపయోగించుకోవడానికి ఉన్న రుణ సౌకర్యాన్ని ఏం అంటారు?

జ: క్యాష్ క్రెడిట్ సౌకర్యం

★ బ్యాంకు రుణాలు, డిపాజిట్ల మధ్య నిష్పత్తిని తెలిపేది?

జ: క్రెడిట్ డిపాజిట్ల రేషియో (CDR)

★ మూలధన పర్యాప్త నిష్పత్తి (Capital Adequacy Ratio – CAR) అంటే ఏమిటి?

జ: నిరర్థక ఆస్తులు (రాని బాకీలు) తట్టుకునేందుకు బ్యాంకులు తామిచ్చే రుణాల్లో ఉన్న సొంత మూలధనం వాటాను తెలిపేది.

★ వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద తీసుకునే స్వల్పకాల రుణాలపై విధించే/ వసూలు చేసే వడ్డీరేటును ఏమంటారు?

జ: రెపో రేటు

★ లోటు బడ్జెట్‌ను పూరించడానికి నూతన కరెన్సీ ముద్రణను ఏమని పిలుస్తారు?

జ: లోటు ద్రవ్య విధానం

★ రివర్స్ రెపో రేటు అంటే ఏమిటి?

జ: వాణిజ్య బ్యాంకుల వద్ద ఆర్‌బీఐ తీసుకునే స్వల్పకాల రుణాలపై చెల్లించే వడ్డీ రేటు.

★ బ్యాంకులు తమ డిపాజిట్ల ఆధారంగా అనేక రెట్ల డిపాజిట్లు సృష్టించి రుణాలు ఇవ్వడాన్ని ఏమంటారు?

జ: పరపతి సృష్టి

★ వాణిజ్య బ్యాంకులు వేటి ఆధారంగా పరపతిని సృష్టిస్తాయి?

జ: ఉత్పన్న డిపాజిట్లు (Derived Deposits)

★ ఉత్పన్న డిపాజిట్లు అంటే ఏమిటి?

జ: బ్యాంకులు రుణాలు/ డిపాజిట్ల ఆధారంగా సృష్టించే డిపాజిట్లు

★ ప్రాథమిక డిపాజిట్లు అంటే ఏమిటి?

జ: బ్యాంకులు ప్రజలు/ వ్యక్తులు/ సంస్థల నుంచి నేరుగా తీసుకునే డిపాజిట్లు

★ భారతీయ మహిళా బ్యాంకు ఏ బ్యాంకులో విలీనమైంది?

జ: ఎస్‌బీఐ

★ ఎస్‌బీఐలో భారతీయ మహిళా బ్యాంకు ఎప్పుడు విలీనమైంది?

జ: 2017, ఏప్రిల్ 1

★ దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు ఏది?

జ: ICICI

★ ICICI ని ఎప్పుడు స్థాపించారు?

జ: 1954

★ దేశంలో ప్రైవేట్ బ్యాంకుల సంఖ్య?

జ: 20

★ దేశంలో ప్రభుత్వం బ్యాంకుల సంఖ్య?

జ: 21

★ నాబార్డ్ ఎప్పుడు ఏర్పాటైంది?

జ: 1982

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)**

★ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1935, ఏప్రిల్ 1

★ RBIని ఏ చట్టం ప్రకారం స్థాపించారు?

జ: బ్యాంకింగ్ చట్టం (1934)

★ భారత రిజర్వ్ బ్యాంకును ఏ సంవత్సరంలో జాతీయం చేశారు?

జ: 1949, జనవరి 1

★ RBI ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ: ముంబయి

★ రిజర్వ్ బ్యాంక్ మొదటి గవర్నర్ ఎవరు?

జ: ఒస్బోర్న్ స్మిత్

★ RBI కి తొలి భారతీయ గవర్నర్ ఎవరు?

జ: సి.డి. దేశ్‌ముఖ్

★ RBI గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు?

జ: కేంద్ర ఆర్థికమంత్రి

★ బ్యాంకుల క్రమబద్ధీకరణ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

జ: 1949

★ RBI ప్రస్తుత గవర్నర్ ఎవరు?

జ: ఉర్జిత్ పటేల్

★ దేశంలో కరెన్సీ నోట్లను జారీ చేసే బ్యాంక్ ఏది?

జ: RBI

★ ప్రభుత్వానికి బ్యాంకర్‌గా భారత్‌లో వ్యవహరించే బ్యాంక్ ఏది?

జ: రిజర్వ్ బ్యాంకు

★ భారతదేశంలో అంతిమ రుణదాతగా వ్యవహరించే బ్యాంక్ ఏది?

జ: RBI

★ దేశంలో బ్యాంకులకు బ్యాంకర్‌గా ఏ బ్యాంకు వ్యవహరిస్తుంది?

జ: RBI

★ దేశంలో పరపతి విధాన ప్రకటన చేసే బ్యాంకు ఏది?

జ: రిజర్వ్ బ్యాంకు

★ దేశంలో విదేశీ మారక నిల్వలను సంరక్షించే బాధ్యత ఎవరిది?

జ: రిజర్వ్ బ్యాంకు

★ RBI గవర్నర్ పదవీకాలం ఎంత?

జ: 4 సంవత్సరాలు

★ రూపాయి నోటుపై ఎవరి సంతకం ఉంటుంది?

జ: కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి

★ RBI పరపతి నియంత్రణ చర్యలు ఏమిటి?

జ: బ్యాంకు రేటు, రెపో రేటు, రివర్స్ రెపో, నగదు నిల్వల నిష్పత్తి, చట్టబద్ధ నిల్వల నిష్పత్తి

★ భారత్‌లో వెయ్యి, 5 వేలు, 10 వేల రూపాయల నోట్లను ఎప్పుడు చలామణి నుంచి తొలగించారు?

జ: 1978, జనవరి 11

★ నిరర్థక ఆస్తులులేని బ్యాంక్‌గా నమోదైన తొలి ప్రభుత్వ బ్యాంక్ ఏది?

జ: ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్

★ రిజర్వ్ బ్యాంకు పరపతి నియంత్రణ చర్యలు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ: ఇవి 2 రకాలు: 1) పరిమాణాత్మక 2) గుణాత్మక పరపతి నియంత్రణ చర్యలు

★ RBI పరపతి నియంత్రణలో పరిమాణాత్మక నియంత్రణ చర్యలు ఏవి?

జ: బ్యాంక్ రేటు, CRR, SLR, రెపో, రివర్స్ రెపో రేటు

★ వాణిజ్య బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు విధించే వడ్డీ రేటు ఏది?

జ: బ్యాంకు రేటు

★ నగదు నిల్వల నిష్పత్తి (Cash Reserve Ratio – CRR) అంటే ఏమిటి?

జ: వాణిజ్య బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత శాతం RBI దగ్గర ఉంచుతాయి. ఆ నిష్పత్తినే CRR అంటారు.

★ చట్టబద్ధ నిల్వల నిష్పత్తి (Statutory Liquidity Ratio – SLR) అంటే ఏమిటి?

జ: వాణిజ్య బ్యాంకులు RBI నిర్ణయం మేరకు, తమ డిపాజిట్లలో బంగారం, బాండ్లు, బిల్లుల రూపంలో ఉంచుకునే నిల్వ

www.eenadupratibha.net

★ భారత్‌లోని ప్రధాన విదేశీ బ్యాంకులు ఏవి?

జ: సిటీ బ్యాంక్, HSBC, డ్యూస్ బ్యాంక్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, ABN ఆమ్రో బ్యాంక్, DBS బ్యాంక్ లిమిటెడ్, మిజుహో బ్యాంక్

★ స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్‌ను నిర్వహించే దేశం?

జ: బ్రిటన్

★ హాంకాంగ్ దేశం భారత్‌లో ఏ బ్యాంక్‌ను నిర్వహిస్తోంది?

జ: HSBC

★ సిటీ బ్యాంక్ ఏ దేశానికి చెందింది?

జ: USA

★ ABN – ఆమ్రో బ్యాంక్ ఏ దేశానికి చెందింది?

జ: నెదర్లాండ్స్

★ డ్యూస్ బ్యాంక్‌ను నిర్వహిస్తున్న దేశం ఏది?

జ: జర్మనీ

★ సింగపూర్ భారతదేశంలో నిర్వహించే బ్యాంక్ ఏది?

జ: DBS బ్యాంక్ లిమిటెడ్

★ మిజుహో కార్పొరేట్ బ్యాంక్ లిమిటెడ్ ఏ దేశానికి చెందింది?

జ: జపాన్

★ ప్రభుత్వ బలహీన బ్యాంకుల పునర్వ్యవస్థీకరణకు నియమించిన కమిటీ ఏది?

జ: ఎం.ఎస్. వర్మ కమిటీ

★ ఎం.ఎస్. వర్మ కమిటీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1999

★ నిర్దిష్ట కాలపరిమితి రుణ చెల్లింపు సమర్థతను తెలిపేది ఏది?

జ: క్రెడిట్ రేటింగ్

★ క్రిసిల్ (CRICIL) ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?

జ: 1988

★ భారత్‌లో క్రెడిట్ రేటింగ్ తెలిపే ప్రధాన సంస్థ ఏది?

జ: క్రిసిల్

★ క్రిసిల్ (CRICIL)ను విస్తరించండి.

జ: క్రెడిట్ రేటింగ్ ఇన్‌ఫర్మేషన్ సర్వీస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

**రచయిత: దాసరి రాజేందర్**